క్లుప్తంగా

ఫరీదుపేటలో కార్డెన్ సెర్చ్


పత్రాలు పరిశీలిస్తున్న పోలీసులు

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని ఫరీదుపేటలో ఎచ్చెర్ల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బృందాలుగా వాహనాలు పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల ధ్రువీకరణ పత్రాలు తనిఖీ చేశారు. పత్రాలు సకాలంలో చూపని వారు స్టేషన్‌కు వచ్చి ధ్రువీకరణ పత్రాలు చూపించాలని సూచించారు.

నిత్యాన్నదానానికి విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

గార: శ్రీకూర్మంలోని కూర్మనాథాలయంలో నిత్యాన్నదాన పథకానికి పాలకొండ గ్రామానికి చెందిన బలివాడ వెంకట మాధవరావు రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఈవో జి.గురునాథంను కలిసి చెక్ అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు చామర్తి సీతారామనృసింహాచార్యులు, నర్సుబాబు తదితరులు పాల్గొన్నారు.
శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో సత్యసాయి సేవాసమితి (పెద్ద మందిరం)కు ప్రొఫెసర్ ఎం.కనకరాజు రూ.10వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో సమితి ఆధ్యాత్మిక కో–ఆర్డినేటర్ మెట్ట నాగభూషణరావు, మందిర కన్వీనర్ కంబ మురళీకృష్ణ పాల్గొన్నారు.

పలువురికి ఆర్థిక సాయం


సాయం అందిస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జెడ్పీ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసముంటున్న విశ్రాంత ఉపాధ్యాయులు డి.త్రినాథరావు దంపతులు శుక్రవారం ఆపదలో ఉన్న పలువురికి ఆర్థిక సాయం అందజేశారు. లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న గూనపాలెంకు చెందిన దేవర కనకారావుకు రూ.5వేలు, నరసన్నపేట మండలం రెడ్డికిపేటలో నివాసముంటున్న కురుమిని ఉషారాణి కుమారుడి చదువు నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.

క్యాంపస్ డ్రైవ్‌లో 20 మంది ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న కంపెనీ ప్రతినిధులు, ఫ్యాకల్టీ

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీవేంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజ్‌లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎస్ బిల్డికన్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) సంస్థ ప్రతినిధులు శుక్రవారం వర్చువల్‌గా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 41 మంది హాజరు కాగా రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా 20 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారిని కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ వినయ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తినాయుడు, సివిల్ హెచ్‌ఓడీ వీకే చక్రవర్తి అభినందించారు

ఆమె నేత్రాలు సజీవం


సత్యవతి(ఫైల్)

శ్రీకాకుళం కల్చరల్: రాజాం మండలం పెనుబాక గ్రామానికి చెందిన బండి సత్యవతి ఆకస్మికంగా మృతి చెందడంతో ఆమె నేత్రాలను కుమారుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, కుటుంబ సభ్యుల అంగీకారంతో దానం చేశారు. మరణానంతరం కూడా మరో ఇద్దరికి చూపునివ్వాలనే ఆలోచనలతో రెడ్‌క్రాస్‌కు విషయం తెలియచేశారు. మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ద్వారా వారి కార్నియాలను సేకరించి విశాఖ ఎల్‌వీప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి తరలించారు. దాత కుటుంబ సభ్యులను చైర్మన్ అభినందించారు. మరణానంతరం నేత్రాలు దానం చేయాలనుకునే వారు 7842699321 నంబరుకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నేత్ర సేకరణ టెక్నీషియన్ సుజాత, నంది ఉమాశంకర్, ఎస్.వంసంతరావు, రంగనాథ మాస్టారు, పెంకి చైతన్య, రాజాం రెడ్‌క్రాస్ బ్రాంచ్ అధ్యక్షుడు సాయిప్రశాంత్ పాల్గొన్నారు.

శంకరాచార్య జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

శ్రీకాకుళం కల్చరల్ : గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ లలితా మహాత్రిపుర సుందరీ దేవీపీఠంలో నిర్వహిస్తున్న జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలకు శృంగేరి జగద్గురు శంకరాచార్య విధుశేఖర భారతి సన్నిధానం వారికి ఆహ్వానం పలికారు. ఈ మేరకు నిర్వాహకులు పెంట వశిష్ట కార్తికేయ శర్మ, రత్నాకర బంగారయ్యశర్మలు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఆర్టీసీలో విలీన వెలుగులు



- ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన సీఎం జగన్
- హామీకి కట్టుబడి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసిన వైనం
- 2017 పీఆర్‌సీ ఎరియర్స్, 2020–21 లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నిధులు విడుదల

డిపో	ఉద్యోగులు
శ్రీకాకుళం–1	359 మంది
శ్రీకాకుళం–2	379 మంది
టెక్కలి	284 మంది
పలాస	337 మంది
డీపీటీవో ఆఫీస్	29 మంది
మొత్తం ఉద్యోగులు	1388 మంది

శ్రీకాకుళం అర్బన్ : ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న డిమాండ్‌ను గత ప్రభుత్వాలు విస్మరించాయి. ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పాదయాత్రలో ఇచ్చిన హామీకి కట్టుబడి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి జిల్లాలో 1388 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఆరు నెలలలోపే దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయని విలీన ప్రక్రియను పూర్తి చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడంతో పాటు జీతభత్యాలు కూడా ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అందిస్తున్నారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉన్నప్పటికీ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నారు.

టంచన్‌గా జీతాలు..

కరోనా వంటి సమయంలో లాక్‌డౌన్ కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం 1, శ్రీకాకుళం 2 డిపోలు, టెక్కలి, పలాస తదితర నాలుగు డిపోలలో బస్సులన్నీ రోడ్లపైకి రాక ఆయా డిపోలకే పరిమితమయ్యాయి. అటువంటి పరిస్థితులలో కూడా ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఆర్టీసీ ఉద్యోగులకు మాత్రం 1వ తేదీ నాటికే వైఎస్సార్ ప్రభుత్వం టంచన్‌గా జీతాలు చెల్లించారు. ఇలా జీతాలు చెల్లించడం దేశ చరిత్రలో మొట్టమొదటిసారి అని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

బాబు హయాంలో జీతాలు కట్..

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు చాలక అనేక ఇబ్బందులు పడేవారు. చంద్రబాబు హయాంలో సమ్మెలు, పోరాటాలు చేసినా తగిన ఫలితం దక్కలేదు. దీనికితోడు కార్మికులను వేధించి సమ్మె కాలానికి జీతాలను కట్ చేసి ఉక్కుపాదం మోపేది. ఉద్యోగ భద్రత కరువై కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీ కార్మికులుగా ఉన్న తాము ప్రభుత్వ ఉద్యోగులుగా మారడంతో సమస్యలకు పరిష్కారం లభించిందని ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పథం సంక్షేమ రథం

నిధులు విడుదల..

ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2017 పీఆర్‌సీ ఎరియర్స్‌కు సంబంధించి 25 శాతం చొప్పున రెండు విడతలుగా నగదు జమ అయ్యింది. 2020–21 లీవ్‌ఎన్ క్యాష్ క్యాష్‌మెంట్‌కు సంబంధించి నిధులు కూడా విడుదలయ్యాయి. దీంతో ఒక్కో ఆర్టీసీ ఉద్యోగికి కేటగిరీ బట్టి సుమారు రూ.40 వేలు నుంచి రూ.లక్ష వరకూ లబ్ధి చేకూరింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల ఇప్పట్లో పీఆర్‌సీ ఎరియర్స్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ అందదని అనుకున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఒక్కసారిగా నగదు అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సాగునీటి కష్టాలకు మోక్షం


సారథి ఆనకట్ట ప్రాంతంలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

జి.సిగడాం: జి.సిగడాం మండలం నాగులవలస, సంతకవిటి మండలం బిళ్లాణి గ్రామాల మధ్య సారధి ఆనకట్ట సమస్య కొలిక్కి రావడంతో రైతులకు సాగునీటి కష్టాల నుంచి విముక్తి లభించనుంది. సుమారు నాలుగు దశాబ్దాల కిందట నిర్మించిన ఈ ఆనకట్ట శిథిలావస్థకు చేరుకోవడంతో పైనుంచి వచ్చిన వర్షపు నీరు పంటపొలాలకు వెళ్లేందుకు అవకాశం ఉండేది కాదు. ఆనకట్ట మరమ్మతులు చేపట్టాలని గత పాలకులకు విన్నవించినా స్పందించకపోడంతో రైతులు ఇబ్బందులు పడేవారు. దీంతో పెంట, నాగులవలస, నక్కపేట, వీఆర్‌పేట, సీతంపేట, మామిడపల్లి, బిళ్లాని, ఇజ్జిపేట, లింగాపురం గ్రామాల పరిధిలో 800 ఎకరాలకు సాగునీటి సమస్య వెంటాడేది. ఎట్టకేలకు జిల్లా అధికారులు ఆనకట్టపై దృష్టి సారించి రూ.15 లక్షల నిధులు విడుదల చేశారు. ఉపాధి పథకం ద్వారా మరో రూ.10లక్షల నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం పనులు జరగడంతో సాగునీటి ఇబ్బందులు తప్పనున్నాయని రైతులు చెబుతున్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం ఎదురుగా 2వ పట్టణ పోలీసు స్టేషన్ పక్కన శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూక సన్యాసిరావు, నిక్కు హరిసత్యనారాయణ, బి.చిన్మయరావు, పి.వైకుంఠరావు, సిబ్బంది నర్సింగరావు, గుణాకరరావు, బి.సతీష్ పాల్గొన్నారు.

సంతోషిమాతకు ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న సంతోషిమాత

శ్రీకాకుళం కల్చరల్ : పాత శ్రీకాకుళంలో సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో మూలవిరాట్టుకు పాలు, పసుపు నీళ్లతో అభిషేకాలు చేశారు. అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మేలు చేసేవారికే మద్దతివ్వండి


గార: శిమ్మపేటలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోకండి
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: ఐదేళ్ల పాటు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి వల్ల మీకు ఎంతగానో మేలు జరిగినందున మేలు చేసిన వారికే మద్దతు ఇవ్వాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. చంద్రబాబుకు అబద్ధాలు చెప్పటం తప్ప జిల్లాకు చేసేందేమీ లేదన్నారు. శుక్రవారం ఉదయం అంపోలు పంచాయతీ లింగాలవలస, రామచంద్రాపురం, బలరాంపురం, సాయంత్రం బందరువానిపేట, వమరవల్లి, కొర్ని, కొర్లాం పంచాయతీల్లో ధర్మాన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఈ ప్రభుత్వం ఎలా పనిచేసింది.. పథకాల వల్ల మేలు జరిగిందా.. లేక నష్టం జరిగిందా అని అంచనా వేయాల్సిన సమయం వచ్చిందన్నారు. హాయిగా జీవించామని భావిస్తే మళ్లీ ప్రభుత్వాన్ని కొనసాగించాలని కోరారు. మాట తప్పిన చంద్రబాబు కావాలో.. మాట నిలబెట్టుకున్న జగన్ కావాలో తేల్చుకోవాలన్నారు. 2014 ఎన్నికల సమయంలో రైతులను, మహిళలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని, చంద్రబాబు మాయ మాటలు నమ్మితే మళ్లీ మోసపోవడం ఖాయమన్నారు. ఒక్క సారి చంద్రబాబు చెప్పిన రైతు రుణ మాఫీ, డ్వాక్రా రుణమాఫీ అంశాలను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చాక మరింతగా సంక్షేమాభివృద్ధి చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ కన్వీనర్ పీస గోపి, పుల్లటి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు గొండు జయరాం, గొలివి వెంకటరమణమూర్తి, పీస శ్రీహరిరావు, ముంజేటి కృష్ణమూర్తి, మార్పు పృథ్వీరాజ్, యాళ్ల నారాయణమూర్తి, అంబటి చినబాబు, ఎంపీటీసీ రుప్ప శ్రీనివాసరావు, అంబటి అంబిక, శీర ప్రభాకరరావు, గొలివి గోవిందరావు, శిమ్మ ఆదినారాయణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోనాడ నర్సింగరావు, కోనాడ నర్సింహులు, కోట రామారావు, శిమ్మ ధర్మరాజు, జోగి అప్పలస్వామి, గనగళ్ల రామారావు, కోడ లక్ష్మయ్య, చంటి, సుగ్గు మధురెడ్డి, ఎంపీటీసీ గుజ్జల అన్నపూర్ణ, పీస శ్రీహరిరావు, ఎంపీటీసీ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.


గార: శ్రీకాకుళం- కళింగపట్నం రోడ్డులో వైఎస్సార్ సీపీ భారీ ర్యాలీ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీకి అందరూ అండగా నిలవాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు సతీమణి గజలక్ష్మి కోరారు. శ్రీకాకుళం నగరంలోని 21వ డివిజన్ మట్టవీధి, పొందరవీధి, రాయివీధి ప్రాంతాల్లో ఎండ రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సాధు వైకుంఠరావు, బత్తిన శ్యామ్, ఆలుగుబెల్లి నాగభూషణరావు, యుగంధర్, మట్ట రమణ, గద్దిబోయిన కృష్ణయాదవ్, వానపల్లి రమేష్, తోట తారక్, లుకలాపు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మునసబుపేటలో ప్రచారం నిర్వహించారు.
● శ్రీకాకుళం నగరంలోని ఆర్‌కే నగర్, హడ్కోకాలనీల్లో ధర్మాన కోడలు సుశ్రీ వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆలుగుబెల్లి నాగభూషణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగు శారద, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ చల్ల అలివేలుమంగ, పి.సుగుణారెడ్డి, వై.గాయత్రి, ఎండ రమేష్, సాధు వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.
శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావును ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఆయన సతీమణి ధర్మాన గజలక్ష్మి కోరారు. మండల పరిధిలోని మునసబుపేటలో ఆమె శుక్రవారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథకంలోకి తీసుకురావాలంటే ధర్మానతోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.
శ్రీకాకుళం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని నవరత్నాలే గెలిపిస్తాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. రూరల్ మండలం కనుగులవానిపేట, కుందువానిపేట గ్రామాల్లో ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మవద్దని, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని 21వ డివిజన్‌లో ధర్మాన గజలక్ష్మి ప్రచారం


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): హడ్కోకాలనీలో ధర్మాన కోడలు సుశ్రీ ప్రచారం


శ్రీకాకుళం రూరల్: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

దమ్మున్న నాయకుడు సీఎం జగన్


రణస్థలం: తెప్పలవలస ప్రచారంలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్, విజయనగరం ఎంపీ బెల్లాన

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమాభివృద్ధి పాలనకే మళ్లీ పట్టం కట్టాలని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం తెప్పలవలస పంచాయతీలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి వేతనదారులతో మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో వలంటీర్లతో ఇంటింటికి పింఛన్లు అందేవని, చంద్రబాబు చేసిన కుట్రవల్ల వృద్ధులు, దివ్యాంగులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోందని చెప్పారు. వృద్ధుల ఉసురు చంద్రబాబుకు తప్పక తగులుతుందన్నారు. మీ ఇంటికి మేలు జరిగితేనే ఓటు వేయమని నిజాయితీగా అడిగే దమ్మున్న నాయకుడు సీఎం జగన్ అని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు టీడీపీ, బీజేపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నారని,కరోనా సమయంలో వీరంతా ఎటువెళ్లారో ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దన్నాన హరి, కోయ్యి సోములరెడ్డి, దన్నాన నర్సునాయుడు, బొమ్మలాట శ్రీరాములు, నాగరాజు, బుడుమూరు యల్లారావు తదితరులు పాల్గొన్నారు.
– ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి ఎచ్చెర్ల మండలం జరజాం, ముద్దాడ, కొంగరాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందని, కూటమి అభ్యర్థులను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలినీ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకరరావు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, నాయకులు ఎన్ని ధనుంజయ, జరుగుళ్ల శంకరరావు, మాడుగుల మురళీధర్‌బాబా, బెండు రామారావు, గుండ రవి, భాగ్యశ్రీ, సీరపు శ్రీరామ్మూర్తి, తిరుపతిరావు పాల్గొన్నారు.
– రణస్థలం: రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కిరణ్‌ను గెలిపించాలని రణస్థలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ, ఎంపీపీ పిన్నింటి రజిని తెలిపారు. రణస్థలం మండలం పతివాడపాలెం, పిషిణి, నెలివాడ, సంచాం, పున్నానపాలెం, పెసరపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రెడ్డి విశ్వేశ్వరరావు, జిల్లా మహిళా కార్యదర్శి గురాన మానస, నాయకులు పతివాడ సత్యం, శ్రీరాములు, బోంతు వెంకటేష్, రెడ్డి రాము, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.
– జి.సిగడాం: మండలంలోని పాలఖండ్యాం, సంతవురిటి, బాతువ, జాడ, జి.సిగడాం, కొత్తపెంట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పున్నాన సోనియా, పున్నాన అక్కలనాయుడు, ఎంపీటీసీలు మక్క శ్రీనివాసరావు, మీసాల శ్రీనివాసరావు, పున్నాన పాపినాయుడు, పున్నాన కోటి, మీసాల పూర్ణ, సింహాద్రి పద్మనాభం, రాము తదితరులు పాల్గొన్నారు.
రణస్థలం: 50 శాతం దళితులు ఉన్న గ్రామాలను దళిత పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని సీఎం జగన్ హామీ ఇవ్వడం హర్షణీయమని ఏఐఎం నాయకులు నేతల అప్పారావు, లుట్టా శ్రీనివాస్, కుప్పిలి గురువులు తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళిత పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ తరపున విస్తృత ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఏఐఎం సభ్యులు నేతల కేసు, కుప్పిలి రాజు, లుట్ట చిరంజీవి, లుట్టా రామారావు, కుప్పిలి రాముడు, సుధ తదితరులు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: జరజాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్, ఎంపీ చంద్రశేఖర్


ఎచ్చెర్ల క్యాంపస్:ముద్దాడలో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలియజేస్తున్న మహిళలు


రణస్థలం: పతివాడపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న గొర్లె పరిమళ, పిన్నింటి రజని


జి.సిగడాం: కొత్తపెంటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


రణస్థలం: దళితవాడల్లో పర్యటిస్తున్న ఏఐఎం సభ్యులు